తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 171 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 26 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## రూ.100 కోట్ల విరాళాన్ని
# తిరస్కరించిన రాష్ట్ర ప్రభుత్వం
## ఇక తెలంగాణను వివాదాల్లోకి లాగకండి



- రూ.100 కోట్లు ఇవ్వొద్దని అదానీకి లేఖ రాశాం
- ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం
- స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడి

**శాసనసభ / హైదరాబాద్ :** స్కిల్ యూనివర్సిటీకి ఇస్తామన్న రూ.100 కోట్లు ప్రభుత్వ ఖాతాలో వేయకండని తాము అదానీకి లేఖ రాశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. »»3లో



3లో

## జీహెచ్ఎంసీలో
# హౌసింగ్ సొసైటీలకు
## భూకేటాయింపులు
# రద్దు చేసిన సుప్రీంకోర్టు

- ప్రభుత్వానికి సొసైటీలు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు
- జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేసిన న్యాయస్థానం
- హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వాలు భూ కేటాయింపులపై రావు బీ చెలికాని పిటిషన్

## 28 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
# 28 రూపాయలు కూడా తీసుకు రాలేదు

- సీఎం పెళ్ళికి వెళ్తున్నారో...ఏమో కానీ తెలంగాణకు ఏమీ తీసుకు రాలేదని విమర్శ
- నిధులు తీసుకు రాకపోతే ప్రశ్నించడం తమ బాధ్యత అని వ్యాఖ్య
- మేం ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయడం లేదన్న కేటీఆర్



3

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు 28 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ అక్కడి నుంచి 28 రూపాయలు కూడా తీసుకురాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పెళ్లికి పోతున్నారో... పేరంటానికి పోతున్నారో... చావుకు పోతున్నారో కానీ... తెలంగాణకు ఏమీ తీసుకురాలేదని విమర్శించారు.

# ప్రాధాన్యత కలిగిన సాగునీటి
## ప్రాజెక్టులను వేగవంతం చేయాలి



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు పూడికతీత పనులను తక్షణం ప్రారంభించాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పనుల కోసం అవసరమైన టెండర్లను వెంటనే పిలవాలని సూచించారు. »»3లో



# అంబర్ - రెసోజెట్ పెట్టుబడులు
## రూ.250 కోట్లు.. వెయ్యి మందికి ఉద్యోగాలు

**శాసనసభ / హైదరాబాద్ :** పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్ – రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. మిగతా »»3లో

## సోలార్ విద్యుత్ ద్వారా అదనపు
# ఆదాయం పొందవచ్చు

- రాష్ట్రంలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ పథకం గురించి చర్చ
- పైలట్ ప్రాజెక్టు కోసం కుప్పం నియోజకవర్గం ఎంపిక



**అమరావతి / శాసనసభ :** ఏపీలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూర్య ఘర్' పథకం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి ఆఫీసు సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా మారాలని అన్నారు.సౌర విద్యుత్ విధానంలో...

మిగతా »»3లో

## రాహుల్ గాంధీ అవినీతిపరుడు అంటున్న అదానీతోనే
# రేవంత్ దోస్తీ చేస్తున్నాడన్న హరీశ్ రావు

- దావోస్‌లో రూ.12,400 కోట్ల ఒప్పందాలు చేసుకున్నారని గుర్తు చేసిన హరీశ్ రావు
- అదానీకి డిస్కంలను అప్పగించి ప్రైవేటీకరించేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శ
- అదానీ రూ.100 కోట్లు తిరస్కరించిన రేవంత్ రెడ్డి... స్పందించిన హరీశ్ రావు



వివరాలు »»3లో

## కాంగ్రెస్ అసమర్థ పరిపాలన
## మరో పేదబిడ్డ ప్రాణం తీసింది




3లో

**శాసనసభ / హైదరాబాద్ :** వాంకిడి గిరిజన అశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు.

# అదానీకి మరో ఎదురు దెబ్బ..
## భారీ ప్రకటన చేసిన ఫ్రెంచ్ దిగ్గజం

**ఢిల్లీ / శాసనసభ :** ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ ఇంధన సంస్థ టోటల్ ఎనర్జీస్ భారీ ప్రకటన చేసింది.అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబ డుల్లో భాగంగా కొత్తగా ఎలాంటి పెట్టుబడులు పెట్టబోమని సోమవారం తెలిపింది.గౌతమ్ అదానీ పై లంచం ఆరోపణలు క్లియర్ అయ్యే వరకు ఇది కొనసాగుతుందని తెలిపింది.అవినీతి విచారణ గురించి తమకు తెలియదని ఇంధన సంస్థ పేర్కొంది.

మిగతా »»3లో



## ఎన్నికల ముందు శుభవార్త..
# మరో 80,000 మందికి వృద్ధాప్య పెన్షన్



3లో

**ఢిల్లీ / శాసనసభ :** ఢిల్లీలో మరో 80 వేల మంది వృద్ధులకు నెలకు రూ.2000 పెన్షన్ ఇవ్వనున్నట్లు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ప్రకటించారు. ఇందుకోసం 24 గంటల్లోనే 10 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# మృత్యువుతో పోరాడి
## ఓడిన విద్యార్థిని శైలజ



**శాసనసభ / హైదరాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన అశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందింది. అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. »»3లో

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె రిసెప్షన్‌కు హాజరైన సీఎం రేవంత్..



**శాసనసభ / హైదరాబాద్ :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె అంజలి బిర్లా 2024 నవంబర్ 12న సింధీ హిందూ మతానికి చెందిన అనీష్ రజనీని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా సోమవారం రాత్రి ఢిల్లీలో నిర్వహించిన ఓం బిర్లా కుమార్తె రిసెప్షన్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.వధూవరులు అంజలి, అనీష్ లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా రేవంత్ వెంట ఉన్నారు.కాగా.. తాజాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె అంజలి బిర్లా ఓ ముస్లిం వ్యక్తిని వివాహం చేసుకున్నారని సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్ అవుతోంది. 'కోట'లో వ్యాపార కుటుంబానికి చెందిన అనీసుర్ రెహమాన్ అనే ముస్లిం వ్యక్తిని వివాహం చేసుకున్నారని పోస్ట్ లో పేర్కొన్నారు. అయితే.. ఈ పోస్టుకు సంబంధించిన నిజం బయటపడింది. అంజలి బిర్లా సింధీ హిందూ మతానికి చెందిన అనీష్ రజనీని వివాహం చేసుకున్నారు. ఈ మేరకు పలు మీడియా సంస్థలు, వార్తాపత్రికలు కథనాలు ఈ విషయాన్ని ధృవీకరించాయి. ఇదే అంశంపై గయా మాజీ ఎంపీ, బీజేపీ నేత హరి మాంఝీ ఎక్స్ (ట్విట్టర్)లో స్పందించారు.. ఈ ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. ఆయన అంజలి బిర్లా, అనీష్‌ల వివాహ ఆహ్వాన పత్రికను కూడా షేర్ చేశారు. దీనిని బట్టి ఈ వైరల్ పోస్ట్ తప్పు అని తేలింది.

## రోడ్డుపైనే లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారి



**శాసనసభ / హైదరాబాద్ / పెద్దపల్లి :** రూ. 20 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ ఏసీబీకి(ACB) పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే..ఓ బిల్లు విషయంలో కాంట్రాక్టర్‌ను నుంచి ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు.దీంతో చేసేదిలేక సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ రూ.20 వేలు అందజేశారు. అక్కడే మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. అలాగే నీటిపారుదల శాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాజీనామా వార్తలు ఖండించిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్



**శాసనసభ / హైదరాబాద్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నానా పటోలే రాజీనామా చేసినట్లు ఉదయం నుంచి వార్తలు హల్‌చల్ చేశాయి.తాజాగా ఆయన స్పందిస్తూ.. ఆ వార్తలు నిజం కాదని కొట్టిపారేశారు. రాజీనామా చేయలేదని వెల్లడించారు. మహా వికాస్ అఘాడీ కూటమి చెక్కుచెదరకుండా ఉందని నానా పటోలే స్పష్టం చేశారు.మహారాష్ట్ర అసెంబ్లీలో 288 సీట్లు ఉండగా.. మహాయుతి కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 48 చోట్లే గెలుపొందింది. 101 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 స్థానాలు మాత్రమే గెలుచుకోవడంతో పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే తగిలింది. 2021లో నానా పటోలే మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పోటీ చేసిన 17 స్థానాలకు గాను 13 స్థానాలను గెలుచుకుంది. అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన సాకొలీ స్థానం నుంచి 208 ఓట్ల ఆధిక్యంతో నానా పటోలే గెలుపొందారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి 132, షిండే శివసేనకు 57, అజిత్ పవార్ ఎన్సీపీకి 41, ఉద్ధవ్ థాకరే పార్టీకి 20, కాంగ్రెస్‌కు 16, శరద్ పవార్ పార్టీకి 10, ఎస్పీకి 2, ఇతరులకు 10 సీట్లు వచ్చాయి. మొత్తం రాష్ట్రంలో 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.ఇదిలా ఉంటే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి (బీజేపీ, శివసేన, ఎన్సీపీ) కూటమి ఘన విజయం సాధించింది. ఇక బీజేపీ అయితే సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే శక్తి.. సంఖ్యాబలం కలిగి ఉంది. 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 132 అసెంబ్లీ స్థానాలను కమలనాథులు కైవసం చేసుకున్నారు. బీజేపీకి వచ్చిన సీట్లలో సగం మాత్రమే షిండేకు చెందిన శివసేనకు వచ్చాయి. ఎన్సీపీకి 41 స్థానాలు ఉన్నాయి. ఇప్పటికే బీజేపీకి సపోర్టు చేశారు. ఎన్సీపీ మద్దతుతో బీజేపీ వ్యక్తి సీఎం కాబోతున్నారు.

## బీఆర్ఎస్ ధర్నాతో రేవంత్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.. సత్యవతి రాథోడ్ ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ భవిష్యత్ ఆశాజ్యోతి కేటీఆర్ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గిరిజనుల్లో ధైర్యం, భరోసా కల్పించడానికే కేటీఆర్ మానుకోటకు వచ్చారని తెలిపారు.కేసీఆర్ పోడు భూములకు పట్టాలు ఇచ్చారని అన్నారు. మనం ధర్నా చేస్తుంటే రేవంత్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పారు. కేటీఆర్ బయటకు వస్తేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో దళిత, గిరిజన, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండకు నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. పదేళ్లలో దేశానికే ఆదర్శంగా తెలగాణను కేసీఆర్ తీర్చిదిద్దారని అన్నారు. పదేళ్లు కేసీఆర్ అద్భుతమైన పాలన కొనసాగించారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మహాధర్నాకు అడ్డుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి భూములు లాక్కోవడమే పనిగా పనిచేస్తున్నారని అన్నారు. అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయడమే మరో ఎజెండా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇది మానుకోట మాత్రమే కాదు.. మొత్తం తెలంగాణ గర్జన అని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ మహాధర్నాతో కాంగ్రెస్ పాలకుల్లో వణుకు మొదలైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గిరిజన జాతి మొత్తం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు 90 శాతం నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే


**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నవంబర్ 26న అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడం ఆశ్చర్యంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.. ఇవాళ ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు 90 శాతం నిధులిస్తోంది ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యం లోని కేంద్ర ప్రభుత్వమే.గ్రామాల్లోని మొక్కల పెంపకం, రైతు వేదికలు, వైకుంఠధామాలు, రోడ్ల నిర్మాణం వంటివన్నీ కేంద్రం ఇస్తోన్న ఉపాధి హామీ పథకం నిధులతో జరుగుతున్నవే. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవి తమవిగా చెప్పుకుంటూ ఏడాది పాలనా విజయోత్సవాల పేరుతో ఉపాధి పనుల ప్రారంభించాలని ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్నట్లుగా కాంగ్రెస్ తీరు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిందేమీ లేక కేంద్రం నిధులతో అమలవుతున్న ఉపాధి పనులను విజయోత్సవాలుగా ప్రారంభించుకోవడం సిగ్గు చేటని అన్నారు. అంతేకాకుండా..'నరేంద్ర మోదీ పాలనలో ఉపాధి కూలీలకు సమున్నత లబ్ధి చేకూరుతోంది. యూపీఏ హయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి దూరమైతే.. ఎన్‌డీఏ పాలనలో కోట్లాది మందికి వరంగా మారింది.



గత పదేళ్లలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్క తెలంగాణలోనే దాదాపు రూ.30 వేల కోట్ల మేరకు కేటాయించి గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే. ఇంత గొప్ప పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకునేలా గొప్పగా ప్రకటనలు చేసుకోవడం సిగ్గుచేటు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఉపాధి హామీ పథకం పనుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో తప్పనిసరిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో ప్రదర్శించాలి. అంతేగాకుండా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నింటికీ ప్రధాన మంత్రి ఫొటో తప్పనిసరిగా ఉండేలా సర్క్యులర్ జారీ చేయాలి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజాక్షేత్రంలో అడుగడుగునా ఎండగడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం..' అని ఆయన అన్నారు.

## పాన్ కార్డు 2.0కి కేంద్ర కేబినెట్ ఆమోదం.. ప్రత్యేకత ఇదే!







**శాసనసభ / హైదరాబాద్ :** ఆదాయపు పన్ను శాఖకు చెందిన పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం ప్రకటించారు. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది.అనంతరం కేబినెట్ నిర్ణయాలను అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.పాన్‌కార్డు ఆధునీకరణకు కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పాన్ కార్డు 2.0తో డిజిటల్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డుల పంపిణీ చేస్తామన్నారు. పేపర్‌లెస్, ఆన్‌లైన్ విధానంలో కొత్త పాన్‌కార్డు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అటల్ ఇన్నోవేషన్ మిషన్ 2.0కు కేబినెట్ ఆమోదం తెలిపింది.అటల్ పథకానికి 2,750 కోట్ల రూపాయలు కేటాయించింది. ప్రాంతీయ భాషల్లో ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. వన్ నేషన్–వన్ సబ్‌స్క్రిప్షన్ పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. సబ్‌స్క్రిప్షన్ పథకానికి రూ.6వేల కోట్లు కేటాయించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో సౌరవిద్యుత్ కేంద్రానికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్‌కు ఆమోదం తెలిపింది.

## బస్సుల్లో సీట్లు ఇవ్వడం లేదని.. దివ్యాంగులు చీరలు ధరించి బస్టాండ్‌లో వినూత్న నిరసన




**శాసనసభ / హైదరాబాద్ / వర్ధన్నపేట, నవంబర్ 25 :** బస్సులో సీట్లు ఇవ్వడం లేదని దివ్యాంగులు వినూత్న నిరసన తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం వారు చీరలు కట్టుకొని ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం దివ్యాంగులకు శాపంగా మారుతున్నదన్నారు. ఉచిత ప్రయాణంతో దివ్యాంగులకు బస్సుల్లో సీట్లు దొరకడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమకు సంబంధించిన సీట్లలో కూర్చోవడంతో దివ్యాంగులకు సీట్లు దొరక్క ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బస్సుల్లో దివ్యాంగులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ షరీఫ్, రాష్ట్ర బాధ్యులు కొల్లూరి ఈదయ్య, గుడిపెల్లి సుమతి, జెట్టబోయిన శ్రీనివాస్, ఇస్లావత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ శాఖపై సీఎం సమీక్ష.. వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశాలు




**శాసనసభ / అమరావతి :** ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. రూ.861 కోట్లతో చేపట్టిన పాత్ హోల్ ఫ్రీ రోడ్ల నిర్మాణం సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు..1307 కిలోమీటర్ల పొడవైన 18 స్టేట్ హైవేలను పీపీపీ పద్ధతిలో నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు.. నరేగా నిధులతో గ్రామాల్లో 13 వేల కిలోమీటర్ల అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని.. పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరగాలని సీఎం సూచించారు.. అయితే, నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. ప్రైవేటు సంస్థల ద్వారా రోడ్ల నాణ్యతపై నివేదికలు తెప్పించాలని కీలక సూచనలు చేశారు.రాష్ట్రంలో మొత్తం 45,378 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్ నెట్ వర్క్ లో 22,299 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు సీఎం చంద్రబాబు.. అయితే, ఇప్పటి వరకు 1,991 కి.మీ మేర రోడ్లపై గుంతలు పూడ్చినట్లు సీఎంకు వివరించారు అధికారులు.. మరోవైపు 1,447 కి.మీ మేర రోడ్లు రిపేర్ చేయలేని స్థితిలో ఉన్నాయని.. వీటి స్థానంలో పూర్తిగా కొత్త రోడ్లు నిర్మించడానికి 581 కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు.. 23,521 కి.మీ లో జంగిల్ క్లియరెన్స్ కి 33 కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రంలో మొత్తం 12,653 రాష్ట్ర హైవేలలో 10,200 కి.మీ మేర పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేపట్టవచ్చు.. ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా పీపీపీ పద్ధతిలో రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్దం చేయాలని తెలిపారు.. మొదటి ఫేజ్ కింద 18 రోడ్లను 1,307 కి.మీ మేర పిపిపి పద్దతిలో నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు.. అయితే, డీపీఆర్ లు తయారు చేసి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలన్న ఈ సందర్భంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## ఖమ్మం నలుదిక్కులా మొక్కలు కనిపించేలా అధికారులు కృషి చేయాలి



**శాసనసభ / హైదరాబాద్ :** ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (జి౦1 భవనం) పనులకు సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా, మంత్రి మాట్లాడుతూ, "ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో అన్ని ప్రాంతాల ప్రజల అవసరాలను తీర్చేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా ప్రజలకు సేవలందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, "నాల్గవ డివిజన్‌లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపన చాలా అవసరమైనది. ఈ ప్రాంతంలో గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు నివసిస్తున్నారు, వారికి ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది" అని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టర్ నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయడానికి పర్యవేక్షణ చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. వికలాంగుల హక్కుల జాతర వేదిక ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం సమర్పించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, "తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యంగులకు రూ. 4,000 పెన్షన్లు రూ. 6,000కు పెంచుతామని చెప్పింది. కానీ ఇప్పటివరకు ఈ హామీ అమలు కాలేదు. వెంటనే పెన్షన్ రూ. 6,000 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం" అని చెప్పారు.

# పార్టీ మారే యోచనలో ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..!



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో మళ్లీ పార్టీ ఫిరాయింపులు మొదలయ్యే అవకాశం ఉంది. హైకోర్టు తీర్పుతో కొంత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది.పార్టీ ఫిరాయింపులపై హై కోర్టులో అప్పీల్ దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ కు టైమ్ బాండ్ లేదని తేల్చి చెప్పింది. రీజనబుల్ టైమ్ లోనే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దీంతో పార్టీ మారేందుకు సిద్ధమైన ఎమ్మెల్యేలకు లైన్ క్లియర్ అయినట్లు కనిపిస్తోంది.ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దగ్గరగా ఉండే ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. వీరు త్వరలో హస్తం గూటికి చేరుతారని పేర్కొన్నారు. ముగ్గురు గులాబీ పార్టీ నేతలు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో ఇద్దరు గ్రేటర్ ఎమ్మెల్యేలు అని ప్రచారం సాగుతోంది. పార్టీ బలహీన పడితే కష్టమని భావిస్తున్న కేసీఆర్ ఎమ్మెల్యేలు పార్టీ మారకుండా చర్చలు జరుపుతున్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటికే చాలా మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. వీరిలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైతరాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఉన్నారు. రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో చేరికల స్పీడ్ పెంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.అంతే కాకుండా గ్రేటర్ హైదరాబాద్ లో బలం పెంచంకునేందుకు గ్రేటర్ కు చెందిన గులాబీ ఎమ్మెల్యేలకు గాలం విసురుతుంది. బీఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు ఆ పార్టీకి గ్రేటర్ బలం లేదు. టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకుని బలం పెంచుకుంది. ఇదే తరహాలో కూడా హస్తం పార్టీ ప్లాన్ చేస్తోంది. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరికి మంత్రి పదవి ఇచ్చేందుకు కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.పార్టీ మారే ఎమ్మెల్యేల్లో ఒకరు గొర్రెల పథకంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరో ఎమ్మెల్యేలకు విద్యాసంస్థలు ఉన్నాయి. వీరిద్దరు పార్టీ మారితేనే సమస్యలు రావని భావిస్తున్నారు.

# ప్రాధాన్యత కలిగిన సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయాలి

పూడికతీత పనుల్లో ఆలస్యం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సోమవారం నీటిపారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ , ఆర్థిక వృద్ధి కోసం నీటిపారుదల ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.సీతారామ ప్రాజెక్టు టెండర్ల పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టు పనుల్లో అనుమతులు లేదా పరిపాలన సంబంధిత జాప్యాలు రాకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మోడికుంట వాగు అంచనాలను రూపొందించడంతో పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.భూ సేకరణలో ఏర్పడే సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ కమిషనర్‌తో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. భూ సేకరణకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ నెల 27న సింగూరు ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కూడా పాల్గొంటారని వివరించారు.డిసెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా, నల్గొండ జిల్లాకు చెందిన ప్రాజెక్టుల పురోగతి, నిధుల అవసరాలు, భూసేకరణలో ఎదురవుతున్న అడ్డంకులు వంటి అంశాలపై పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖలో లష్కర్ నియామకంతో పాటు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలకు సంబంధించిన మార్గదర్శకాలను ఖరారు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

# అంబర్ - రెసోజెట్ పెట్టుబడులు రూ.250 కోట్లు.. వెయ్యి మందికి ఉద్యోగాలు

అంబర్ – రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు.దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు.

# అర్ధరాత్రి స్మశానంలో చేసిన పనికి లేడీ అఘోరీపై కేసు నమోదు!



**శాసనసభ / హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన లేడీ అఘోరి వ్యవహారం ఇప్పుడు తాజాగా పోలీస్ కేసు నమోదు కావటంతో మరో మారు చర్చనీయాంశం అయ్యింది. గత కొంత కాలంగా స్థానికులతో పాటు పోలీసులను కూడా ఇబ్బంది పెడుతున్న లేడీ అఘోరీ నాగ సాధు వ్యవహారంలో తాజాగా కేసు నమోదు అయ్యింది.

**అర్ధరాత్రి స్మశానంలో అఘోరీ పూజలు**

ఇక ఇటీవల వరంగల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సమయంలో వరంగల్ కు చేరుకున్న అఘోరి వరంగల్లోని బెస్తం చెరువు స్మశాన వాటికలో రాత్రివేళ పూజలు చేసిన విషయం తెలిసిందే. అఘోరి శరీరానికి చితిలోని బూడిదను పూసుకొని ఆరిపోయిన చితి పైన త్రిశూలాలను ఏర్పాటు చేసి కోడిని కోసి రక్త తర్పణం ఇచ్చి పూజలు చేసింది.

**అర్ధరాత్రి స్మశానంలో అఘోరీతో హిజ్రాలు**

దీంతో అఘోరి స్మశానంలో పూజలు చేస్తుందని చూసిన స్థానికులు తీవ్రభయాందోళనలకు గురయ్యారు. ఇక ఈ విషయం తెలుసుకున్న హిజ్రాలు కూడా అప్పుడు అర్ధరాత్రి అఘోరీని కలవడానికి స్మశానానికి వెళ్లారు. అఘోరి నాగసాధు కూడా ఒక హిజ్రా కావడంతో హిజ్రాలు తన మానసిక స్థితిని తెలుసుకోవడం కోసం అక్కడికి వెళ్లారు. పబ్లిక్ ప్రదేశాలలో తిరగడం తప్పని చెప్పే ప్రయత్నం చేశారు.

**హారర్ సినిమాలా కోడిని చంపి పూజలు**

పబ్లిక్ ప్రదేశాలలో ఎందుకు తిరుగుతున్నావని అర్ధరాత్రి స్మశానానికి వెళ్లిన హిజ్రాలు అఘోరి నాగసాధును ప్రశ్నించారు . కానీ వారికి ఏమీ సమాధానం చెప్పని అఘోరీ హారర్ సినిమాని తలపించే విధంగా ఆరిపోయిన చితిపైన త్రిశూలాలు ఏర్పాటు చేసి ఆ త్రిశూలాల మధ్యలో కూర్చొని తన వెంట తెచ్చుకున్న పూజా సామాగ్రి తో, కోడితో పూజలు చేశారు.

**అఘోరీపై ఫిర్యాదు చేసిన కరీంనగర్ వ్యక్తి**

అక్కడ కోడిని బలిచ్చి చేసిన పూజల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో కరీంనగర్ కు చెందిన రోహన్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయటంతో లేడీ అఘోరీపైన మామునూరు పోలీస్ స్టేషన్ లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక అఘోరీపై ఫిర్యాదు చేసిన రోహన్ రెడ్డి కోడిని బలిచ్చి హింసించిన వీడియోతో ఫిర్యాదు చేశారు.

**మామునూరు పోలీస్ స్టేషన్ లో అఘోరీపై కేసు**

తెలంగాణా జంతువుల మరియు పక్షుల బలి నిరోధక చట్టం 1950, బీఎన్ఎస్ యాక్ట్ 2023, ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాలిటీ యాక్ట్ 1960 క్రింద కేసు నమోదు చెయ్యాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మామునూరు పోలీస్ స్టేషన్లో కోడిని చంపిన కేసు నమోదైంది. లేడీ అఘోరీపై 325 BNS 11(1)(A) PCCA సెక్షన్లలో పోలీసులు కేసులు నమోదు చేశారు.

# రాహుల్ గాంధీ అవినీతిపరుడు అంటున్న అదానీతోనే రేవంత్ దోస్తీ చేస్తున్నాడన్న హరీశ్ రావు

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి గౌతమ్ అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన 100 కోట్ల నిధులను వెనక్కి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు సరే, మరి అదానీ అవినీతి మీద రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్నారని, ఆ సమయంలోనే మీరు దావోస్‌లో అదానీతో రూ.12,400కోట్ల ఒప్పందాలు చేసుకున్న సంగతేమిటి ? అని హరీశ్ రావు ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి? నిలదీశారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడతామనే ప్రతిపాదనతో అదానీ వస్తే, తాము మర్యాదపూర్వకంగా కలిసిచాయ్ తాగించి పంపించామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ అవినీతిపరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ (తెలంగాణ కాంగ్రెస్) రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు.ఢిల్లీలో అదానీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తుంటే... అదే అదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని, ఇప్పుడు అదానీ అవినీతి బయటికి రాగానే మాట మార్చారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరించిన రాష్ట్ర ప్రభుత్వం ఇక తెలంగాణను వివాదాల్లోకి లాగకండి

ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. విమర్శల దృష్ట్యా ఈ విరాళం తిరస్కరించినట్లు వెల్లడించారు. అదానీ విషయమై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోందన్నారు. అమెరికాలో కేసు నమోదు కావడంతో ఈ చర్చ సాగుతోందన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం కూడా నిధులు సేకరించిందని ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు తమ ప్రభుత్వం టెండర్లను పిలిచి ప్రాజెక్టులు ఇస్తోందని వెల్లడించారు. దేశంలోని ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా.. ఇలా ఎవరికైనా తెలంగాణలోనూ వ్యాపారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. సీఎస్ఆర్ కింద మాత్రమే అదానీ గ్రూప్ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఈ రూ.100 కోట్లను సీఎం, మంత్రులకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లను స్వీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు లేఖ రాసినట్లు చెప్పారు.**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చానన్న సీఎం** లోక్ సభ స్పీకర్ కుమార్తె వివాహం కోసం తాను ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత తన ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలపై రేపు ఎంపీలతో చర్చిస్తామన్నారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి రేపు రాష్ట్ర సమస్యలను కేంద్రానికి వివరిస్తామన్నారు. కొంతమంది తాను 28సార్లు ఢిల్లీకి వచ్చినట్లు చెబుతున్నారని, కానీ వారిలా పైరవీలు చేయడానికో... బెయిల్ కోసమో తాను ఢిల్లీకి రావడం లేదన్నారు. కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవడం కోసం వస్తున్నామన్నారు. అవసరమనుకుంటే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వస్తానన్నారు.

# ఎన్నికల ముందు శుభవార్త.. మరో 80,000 మందికి వృద్ధాప్య పెన్షన్

తాను ఎక్కడికి వెళ్లినా పింఛను ప్రారంభించాలని వృద్ధులు కోరేవారని కేజ్రీవాల్ చెప్పారు. అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి అతిషి, మంత్రి సౌరభ్ భరద్వాజ్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. 'ఢిల్లీలో 80 వేల వృద్ధాప్య పింఛన్లు ప్రారంభమవుతున్నాయి. 2015లో మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 3.32 లక్షల మంది వృద్ధులు పింఛను పొందుతున్నారు. దాదాపు 4.50 లక్షలకు పెంచాం. ఇప్పుడు మరో 80 వేల పెంపు జరుగుతోంది.' అని కేజ్రీవాల్ అన్నారు.వృద్ధులకు పెన్షన్‌పై కేబినెట్ ఆమోదించడమే కాకుండా ఢిల్లీ ప్రభుత్వం కూడా అమలు చేసిందని కేజ్రీవాల్ అన్నారు. నిన్నటి నుంచి ఈ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది.. 24 గంటల్లో 10 వేల దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఢిల్లీలో 60 నుంచి 69 ఏళ్ల మధ్య ఉన్న వృద్ధులకు నెలకు రూ.2,000 పెన్షన్ వస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు రూ.2500 పెన్షన్ వస్తుందని చెప్పారు. మరోవైపు.. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో పాలిస్తున్న బీజేపీని దుయ్యబట్టారు. డబుల్ ఇంజన్‌లో రూ.500–600, సింగిల్ ఇంజన్‌లో నెలకు రూ.2500 పెన్షన్ వస్తుందని కేజ్రీవాల్ అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతికూలత ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ ఇంజిన్‌తో కొనసాగండి అంతా బాగానే ఉంటుందని తెలిపారు.తాను జైలుకు వెళ్లగానే వృద్ధుల పింఛను నిలిపివేశారని కేజ్రీవాల్ అన్నారు. బయటకు రాగానే దాన్ని ప్రారంభించానన్నారు. ఈ పెద్దల ఆశీర్వాదంతోనే తాను బయటకు వచ్చానని ఆప్ అధినేత తెలిపారు. వృద్ధులకు పెన్షన్ ఇవ్వడం వల్ల ఆశీస్సులు, శ్రేయస్సు లభిస్తాయని అన్నారు. దీనివల్ల ఆదాయం పెరుగుతుంది తప్ప తగ్గదని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు భూకేటాయింపులు రద్దు చేసిన సుప్రీంకోర్టు

తాజాగా విచారణ జరిపి తుది తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఆ భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది.కాగా, జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు భూ కేటాయింపులను రద్దు చేస్తూ తుది తీర్పును వెల్లడించింది.ఇక ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాలు కేటాయించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం అందజేశారు. అయితే తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పుతో హౌసింగ్ సొసైటీలు పొందినభూముల విషయమై సందిగ్ధత నెలకొంది.

# 28 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి 28 రూపాయలు కూడా తీసుకు రాలేదు

తెలంగాణకు నిధులు తీసుకురాకపోతే ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు.తాను ఢిల్లీలో దాక్కున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈడీ దాడుల నుంచి తప్పించుకోవడానికి ఫైవ్ స్టార్ హోటల్ లో చీకట్లో కాళ్లు పట్టుకున్నది ఎవరో అందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు. మీ బడే బాయ్... చోటే మియాల వ్యవహారం అందరికీ తెలుసునన్నారు.పోరాటం బీఆర్ఎస్ రక్తంలోనే ఉందని, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ అన్నారు. వారిలా తాము ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయమన్నారు. తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమది అయితే, పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసి ఓటుకు నోటులో దొరికిన చరిత్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు: సీఎం చంద్రబాబు

గృహ అవసరాలకు సరిపోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు విక్రయించవచ్చని, తద్వారా అదనంగా ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలు గరిష్ఠ లబ్ధి పొందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.**సోలార్ విలేజ్ పైలట్ ప్రాజెక్టుగా కుప్పం** నేటి సమీక్షలో సోలార్ విలేజ్ అంశం కూడా సమీక్షకు వచ్చింది. 100 శాతం సోలార్ విద్యుత్ సరఫరాకు పైలట్ ప్రాజెక్టుగా సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంను ఎంపిక చేశారు.

# కాంగ్రెస్ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసింది : ఎమ్మెల్సీ కవిత

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసింది. కన్నతల్లికి కడుపు కోత మిగిల్చింది. వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురై 20 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి శైలజ మరణ వార్త నన్ను ఎంతగానో కలచి వేసింది అని కవిత పేర్కొన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది ప్రాణాలు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పాఠశాలలో కనీసం బుక్కెడు బువ్వ కూడా పెట్టకుండా, పదకొండు నెలల్లో 43 మంది విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలే అని కవిత ఆరోపించారు.

# మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థిని శైలజ

వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు.వీరిలో ఇద్దరు కోలుగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువు ల రోదనలు మిన్నంటాయి. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి.

# అదానీకి మరో ఎదురు దెబ్బ.. భారీ ప్రకటన చేసిన ఫ్రెంచ్ దిగ్గజం

బిలియనీర్ గౌతమ్ అదానీ వ్యాపార సామ్రాజ్యంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో టోటల్ ఎనర్జీస్ ఒకటి. ఇది ఇంతకుముందు గ్రూప్ యొక్క పునరుత్పాదక ఇంధన వెంచర్ అదానీ గ్రీన్ ఎనర్జీ , సిటీ గ్యాస్ యూనిట్ అదానీ టోటల్ గ్యాస్‌లో వాటాలను కైవసం చేసుకుంది.అదానీ గ్రూప్ కంపెనీల్లో టోటల్ ఎనర్జీస్ ప్రధాన వాటాదారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ 19.75 శాతం వాటాను కలిగి ఉంది. ఇది గౌతమ్ అదానీ నేతృత్వంలోని భారతీయ సమ్మేళనాకి చెందిన సహజ వనరుల ద్వారా విద్యుత్తును తయారు చేసే విభాగం. ఏఈజీఎల్‌తో కలిసి సౌర, పవన శక్తి నుంచి కరెంట్‌ను తయారు చేస్తాయి. ఈ జాయింట్ వెంచర్ కంపెనీలలో 50 శాతం వాటాను కలిగి ఉంది. అదానీ టోటల్ గ్యాస్‌లో ఫ్రెంచ్ సంస్థ 37.4 శాతం వాటాను కలిగి ఉంది. ఇది ఆటోమొబైల్స్‌కు సీఎన్‌జీ విక్రయిస్తుంది. వంట కోసం ఇళ్లకు పైపుల ద్వారా సహజ వాయువును సరఫరా చేస్తుంది.ఇప్పటికే పెట్టుబడులను నిషేధించిన కంపెనీ.."అదానీపై వచ్చిన లంచం ఆరోపణలు .. మా కంపెనీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయి. టోటల్ ఎనర్జీస్ ఇలాంటి అవినీతిని ప్రోత్సహించదు. " అని ఫ్రెంచ్ దిగ్గజం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా.. జనవరి 2021లో, టోటల్ ఎనర్జీస్ లిస్టెడ్ కంపెనీ ఏఈజీఎల్ లో మైనారిటీ వాటాను కొనుగోలు చేసింది. ఇప్పుడు అది 19.75 శాతం వాటాదారు. భారత్‌లో సహజ వనరుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తిని ప్రక్రియలో భాగంగా మూడు జాయింట్ వెంచర్లలో 50 శాతం వాటాను కూడా కొనుగోలు చేసింది.అదానీపై వచ్చిన ఆరోపణలు ఏంటి..భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకొనేందుకు గౌతమ్ అదానీ, మరో ఏడుగురుతో కలిసి అధికారులకు లంచాలు ఆఫర్ చేసినట్లు అమెరికా ఎఫ్‌బీఐ చెబుతోంది.ఈ ఆరోపణల్లో అమెరికా ఇన్వెస్టర్ల నిధులు కూడా ఉండటంతో ఆ దేశం దర్యాప్తు ప్రారంభించింది. ముఖ్యంగా రెండు అంశాలకు సంబంధించినవి. ఫైనాన్షియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపి అమెరికా, ఇతర ప్రదేశాల్లోని మదుపర్లకు ఆఫర్ చేసిన 1 బిలియన్ డాలర్ల విలువైన బాండ్లకు సంబంధించినది రెండో ఆరోపణ.

# రాయల్ బెంగాల్ టైగర్ ఇక లేదు..!



**శాసనసభ / హైదరాబాద్ :** రాయల్ బెంగాల్ టైగర్ మృతి చెందింది. తిరుపతి శ్రీ వెంకటేశ్వర జూ పార్కులో ఈ ఘటన చోటు చేసుకుంది. 2018లో 11 ఏళ్ల వయస్సు ఉన్న ఈ పులిని బెంగళూరులోని బన్నెరగట్ట బయోలాజికల్ పార్క్ నుంచి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు.మృతి చెందిన టైగర్‌ను మధు అని ముద్దుగా పిలుచుకుంటారు.ఈ టైగర్‌కు 11 సంవత్సరాలు.మృతి చెందిన టైగర్ వృద్ధాప్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.వృద్ధాప్యం వల్ల అనేక అవయవాలు పనిచేయకపోవడం, ఆహారం సరిగా తినకపోవడం వంటి కారణాల వల్ల మృతి చెందిందని జూ అధికారులు తెలిపారు.రెండేళ్ల నుంచి అనారోగ్యంగా ఉన్న ఈ పులిని సందర్శనకు ఉంచకుండా, ప్రత్యేక సెల్ లో ఉంచి వైద్యం అందిస్తున్నట్టు జూ క్యురేటర్ సెల్వం పేర్కొన్నారు. ఆరోగ్యం క్షీణించడంతో రాయల్ బెంగాల్ టైగర్ ఈరోజు మధ్యాహ్నం కన్నుమూసిందని పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది.

## వరుడి వెతుకులాటలో రోడ్డెక్కిన ఇన్‌ఫ్లూయెన్సర్.. ప్లకార్డు చేతితో పట్టుకుని మరీ..




**శాసనసభ / ఢిల్లీ :** గత కొంతకాలంగా భారత్‌లో వధూవరుల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు తగిన వరుడు లేదా వధువును గుర్తించేందుకు వివిధ మ్యారేజ్ బ్యూరోలు, మధ్యవర్తులను కలవాల్సి వస్తోంది.ఏళ్ల తరబడి తిరిగితే కానీ బిడ్డలకు పెళ్లి చేయలేకపోతున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఓ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ చేసిన పని నెట్టింట వైరల్ అవుతోంది.సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ అయిన సయాలీ సావంత్ వరుడి కోసం వెతుకులాటలో భాగంగా రోడ్డెక్కారు. ఆమెకు దాదాపు 78 వేల మంది ఫాలోవర్లు ఉండటం విశేషం. ఆమె ముంబైలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం తాజ్ హోటల్ ముందు ఓ ప్లకార్డుతో దర్శనమిచ్చారు. తన ఫోటోతో కూడిన వివరాలు అందులో పొందుపరిచి, వరుడి కోసం వెతుకుతున్నట్లు పేర్కొంది. కాబోయే భర్త కోసం ఓ షరతు కూడా విధించింది. తనకంటే అతడు పొడవుగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పింది.ఈ అసాధారణమైన చర్య అక్కడ పలువురి దృష్టిని ఆకర్షించింది. చాలా మంది ఆమెతో సెల్ఫీలు తీసుకోవడం, ఫొటోలు తీయడం సహా రీల్స్ చేయడం ప్రారంభించారు. మరికొంతమంది పురుషులు పాజిటివ్‌గా స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు కూడా. 'ముల్గా రెడీ అహే అమ్మా (ఒక అబ్బాయి మాకోసం సిద్ధంగా ఉన్నాడు) అంటూ స్నేహితుల బృందం సరదాగా టీజ్ చేసింది.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట రచ్చ చేస్తోంది. ఇప్పటి వరకు 14 వేలకు పైగా లైక్‌లు రావడంతో పాటు కామెంట్ల వర్షం కురుస్తోంది. చాలా మంది సావంత్ సాహసోపేతమైన విధానాన్ని మెచ్చుకుంటూ డేరింగ్ సయాలీ హ్యాట్ ఆఫ్, సయాలీ నువ్వు గ్రేట్ అని పోస్టులు పెడుతున్నారు. మరికొందరు తమ గ్రామంలో ఓ అబ్బాయి పెళ్లికోసం వేచి చూస్తున్నాడంటూ కామెంట్స్ చేశారు.

## త్వరలో రేషన్ కార్డులు అందజేస్తాం



**శాసనసభ / హైదరాబాద్ :** కాళేశ్వరం నీటి చుక్క వాడకుండానే ఎల్లంపల్లి నుంచి నీరు పొదుపుగా వాడుకొని పెద్ద ఎత్తున వరి పంట పండించామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఉంటే ఇప్పటికైనా క్లియర్ చేయాలని ఆయన సూచించారు. సన్న వడ్లకు బోనస్ రాకుంటే ప్రతిపక్ష నాయకులు మా దృష్టి కి తీసుకురావాలి.. రాని వారికి డబల్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో రైతు భరోసా పై చర్చించి తప్పకుండా ఇస్తామని ఆయన తెలిపారు. మహారాష్ట్ర లో జాతీయ పార్టీగా ప్రకటించిన బీఆర్ఎస్ అక్కడ ఒక సీట్ కి కూడా పోటీ చేయలేదు.. గెలువలేదని,మహారాష్ట్రలో బీజేపీ గెలిస్తే సంతోషపడుతున్నా రా.. కాంగ్రెస్ ఓడిపోయినందుకు సంతోషపడుతున్నారా బీఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ఒకటే అని, గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ చేస్తోందన్నారు పొన్నం ప్రభాకర్.బీజేపీ కి బీఆర్ఎస్ బీ టీం అని ఆయన విమర్శించారు. బస్‌లలో అల్లం, ఎల్లిపాయలు పొట్టుతీస్తూ, పని లేకుండా తిరుగుతున్నారని మహిళల్ని అవమానించింది బీఆర్ఎస్ పార్టీ అని ఆయన మండిపడ్డారు. త్వరలో రేషన్ కార్డులు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ లో పెద్ద అన్నదాన సత్రం చేపట్టామని, అవాస్తవాలు ప్రచారం చేయద్దన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి మొదటి రెండు నెలలు కరెంటు తెలువకుండా కట్ చేశారు.. అధికారులను సస్పెండ్ చేసి నట్లు టైట్ చేస్తే సెట్ అయ్యారన్నారు.

# తిరుమలకు వెళ్ళే సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలపై టీటీడీ శుభవార్త!



**శాసనసభ / ఢిల్లీ :** తిరుమలలో భక్తులకు సౌకర్యాలపై నిత్యం కసరత్తు చేస్తున్న టీటీడీ తిరుమల వేదికగా జరిగే ఉత్సవాలపై అంతే బాగా ఫోకస్ చేస్తుంది. ఇప్పటికే తిరుచానూరులో పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నారు.ఇదే సమయంలో వైకుంఠ ఏకాదశికి సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాలకు ఏర్పాట్లు ఘనంగా చెయ్యాలని నిర్ణయించారు.వచ్చే జనవరి 10న వైకుంఠ ఏకాదశి ఉ ండటంతో వైకుంఠ ద్వార దర్శనాల విషయంలో టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. నేడు మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో వివిధ శాఖల ఉ న్నతాధికారులతో సమావేశంనిర్వహించి ఆయన కీలక ఆదేశాలు ఇచ్చారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు, మొత్తం 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలను టీటీడీ కల్పించనుంది.ఇక శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలకు నలభై రోజులు మాత్రమే ఉ ండటంతో అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని ఆయా శాఖల అధికారులందరినీ అడిషనల్ ఈఓ ఆదేశించారు. అయితే పది రోజుల పాటు జరిగే వైకుంఠ ద్వార దర్శనాల్లో సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు.వైకుంఠ ద్వార దర్శనాల పది రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చెయ్యాలని నిర్ణయించారు. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రం దర్శనాలు కల్పించనుంది. జనవరి 10 నుండి 19వ తేది వరకు వరకు 10 రోజుల పాటు చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆర్మీ, ఎన్ఆర్ఐ దర్శనాలు రద్దు చెయ్యాలని నిర్ణయించారు. జనవరి 09 నుండి 19 వరకు ఆర్జిత సేవలు రద్దు చేయనున్నట్టు నిర్ణయం తీసుకున్నారు.సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన సమయం కల్పించేలా జారీ చేయాల్సిన టికెట్ల కోటా పైన , అలాగే ఇతర అంశాలపై మరో రెండు వారాల్లో మరో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశికి కావలసిన పూల అలంకరణలు, భక్తులకు వసతి, శ్రీవారి సేవకులు, స్కాట్‌లను నియమించడం, ట్రాఫిక్ నిర్వహణ, పారిశు ద్ధ్యం, ఇతర అంశాలపై కూడా ఆయన చర్చించారు.జనవరి 10న స్వర్ణ రథం ఊరేగింపు ఉ ంటుందని, అలాగే 11న చక్ర స్నానం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇది ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని పేర్కొన్నారు. ఇక మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో 10 రోజుల పాటు ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు అన్న ప్రసాదం పంపిణీ చేయబడుతుందని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

# ప్రధాని మోదీ విశాఖ పర్యటన రద్దు.. ఏపీ ప్రజల ఆశలపై నీళ్ళు!



**శాసనసభ / ఢిల్లీ :** ఏపీ వాసుల కలలు నెరవేర్చేందుకు చేయ తలపెట్టిన భారత ప్రధాని మోదీ విశాఖ పర్యటన రద్దయ్యింది. ఏపీ వాసుల ఆశలపై తుఫాను నీళ్ళు చల్లింది. తీవ్ర తుఫాన్ ఏపీకి పొంచి ఉన్న నేపథ్యంలో, ఐఎండీ హెచ్చరికలతో ప్రధాని మోదీ పర్యటన రద్దయినట్టు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 29వ తేదీన విశాఖ నగరంలో పర్యటిస్తారని అధికారులు ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా అక్కడ రోడ్ షో లోనూ, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభలోనూ పాల్గొనాల్సి ఉండగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే తాజా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన రద్దయ్యింది.తుఫాను ప్రభావం ఏపీలోని కోస్తాంధ్రపై ఉండనున్న నేపథ్యంలో ఈ నెల 29వ తేదీన జరగవలసిన ఆయన పర్యటనను రద్దు చేస్తూ పీఎంఓ ఆఫీసు నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ పర్యటన కోసం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో లక్ష మందితో సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో భారీ ఏర్పాట్లను కూడా చేస్తున్నారు. కానీ అనుకోని విధంగా వాతావరణ పరిస్థితుల కారణంగా మోదీ విశాఖ పర్యటన రద్దయ్యింది.ఏపీ ప్రజలు ప్రధాని మోదీ పర్యటనపై చాలా ఆశగా ఎదురు చూస్తున్న క్రమంలో తుఫాను ప్రజల ఆశలను అడియాశలు చేసింది. ఒకవేళ మోదీ విశాఖలో పర్యటిస్తే అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం పూడిమడకలో 85000 కోట్లు పెట్టుబడితో నిర్మించే ఎన్టిపిసి నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా విశాఖవాసుల దశాబ్దపు కల రైల్వే జోన్ 2కు కూడా ప్రధాన నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసేవారని సమాచారం.వీటితో పాటు అనేక కీలక ప్రాజెక్ట్ లకు శంకుస్థాపనలు చెయ్యాల్సి ఉంది. అక్కడ ఏర్పాటు చేసిన రోడ్ షోలోనూ, అలాగే భారీ బహిరంగ సభలోనూ ఆయన ప్రసంగించాల్సి ఉంది. కానీ ఆయన పర్యటన రద్దుతో ఆ అవకాశం లేకుండా పోయింది. మోదీ పర్యటన ఉందని జోష్ లో ఉన్న బీజేపీ శ్రేణులను సైతం తుఫాను హతాశులను చేసింది.

# ఏఈఈ-డీఈఈ ఇంజనీర్లపై కాళేశ్వరం కమిషన్ చీఫ్ అసహనం





**శాసనసభ / హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. అయితే.. దీనిపై సమగ్ర విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ నేతృత్వంలో కాళేశ్వర కమిషన్‌ను ఏర్పాటు చేసింది.అయితే.. ఈ క్రమంలోనే నేడు మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీల వద్ద పనిచేసిన DEE -AEE లను కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ విచారించించారు. విచారణలో AEE DEE ఇంజనీర్లపై కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు చెప్పాలి ముందుగా అనుకొని వచ్చి పొంతన లేని సమాధానాలు చెప్పొద్దు అని కమిషన్ చీఫ్ వ్యాఖ్యానించారు. ఫీల్డ్ లో జరిగిన పనులకు సంబంధించిన రిజిస్టర్లను సంతకాలు చేసుకున్న కమిషన్.. రిజిస్టర్లలో ఇంజనీర్ల చేత సంతకాలు తీసుకున్నారు. మేడిగడ్డ బ్లాక్ 7కు సంబంధించిన ఫీల్డ్ వర్క్ ప్లేస్మెంట్ రిజిస్టర్ లను సంతకాలు చేయించుకున్నారు. కాళేశ్వరంలో జరిగిన పనులపై ప్లేస్మెంట్ రికార్డులు రోజువారిగా చేశారా లేదా? ఒకరోజు పనిని మరొక రోజు నమోదు చేశారని కమిషన్ ప్రశ్నించింది.కుంగిన పిల్లర్లకు సంబంధించిన బ్లాక్ 7 రిజిస్టర్ లపై ఇంజనీర్ల సంతకాలు తీసుకుంది కమిషన్. 2020లోని కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ వద్ద డ్యామేజీని గుర్తించి ఉన్నతాధికారులకు నిర్మాణ సంస్థలకు లేఖలు రాసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మొదటి డ్యామేజీ 2020లోనే జరిగినట్లు గుర్తించి లేఖలు రాసినట్లు కమిషన్ ముందు ఇంజనీర్లు చెప్పినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు మిస్ అయినట్లు కమిషన్ గుర్తించింది. మేడిగడ్డ బ్లాక్ 7తో పాటు మూడు బ్యారేజీలకు సంబంధించిన వర్క్ ప్లేస్మెంట్ రిజిస్టర్ లను స్వాధీనం చేసుకుంది కాళేశ్వరం కమిషన్.

# మహారాష్ట్ర సీఎం రేసులో బిగ్ ట్విస్ట్-అజిత్ కింగ్ మేకర్ గా ఆయనే సీఎం..!



**శాసనసభ / హైదరాబాద్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి సాధించిన ఘన విజయం తర్వాత 72 గంటల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది.మహా రాష్ట్ర అసెంబ్లీ గడువు ఇప్పటికే ముగియడంతో ఇవాళ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు కొత్త సీఎంగా ఎవరికి ఛాన్స్ దక్కబోతోందన్న ఉత్కంఠ నెలకొంది. ఇలాంటి సమయంలో భారీ ట్విస్ట్ ఎదురైంది.మహారాష్ట్ర సీఎంగా గత మూడేళ్లుగా అధికారం చెలాయించిన ఏక్ నాథ్ షిండే కు తిరిగి పగ్గాలు అప్పగించాలని ఆయన పార్టీ నేతలు కోరుతుండగా.. బీజేపీ మాత్రం ఇందుకు ససేమిరా అంటోంది. 132 సీట్లు సాధించిన తమను కాదని సీఎం పదవిని 50 సీట్లు సాధించిన శివసేనకు ఎలా ఇస్తామని ప్రశ్నిస్తోంది. దీంతో గత మూడేళ్లలో షిండే పాలన వల్లే తిరిగి తాము అధికారంలోకి వచ్చామని శివసేన గుర్తుచేస్తోంది. ఈ తరుణంలో సీఎం రేసులో లేని మరో భాగస్వామి అజిత్ పవార్ కీలకంగా మారారు.మహారాష్ట్ర కొత్త సీఎం ఎంపికలో అజిత్ పవార్ కీలకంగా మారారు. ఇంకా చెప్పాలంటే ఇప్పుడు ఆయనే కింగ్ మేకర్. ఎలాగో సీఎం కాలేని పరిస్థితుల్లో కొత్త ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ కు అండగా నిలవడం ద్వారా ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం సహా కీలక పదవులు తీసుకోవాలని అజిత్ పవార్ పట్టుదలగా ఉన్నారు. దీంతో షిండేకు బీజేపీతో కలిసి షాకివ్వాలని అజిత్ పవార్ భావిస్తున్నారు. అదే జరిగితే ఇవాళ సాయంత్రానికి ఫడ్నవీస్ సీఎంగా ఎంపికకావడం లాంఛనంగా కనిపిస్తోంది.

# ఇదేం పాలన సారూ?

- రైతుబంధు లేదు, బోనస్ లేదు
- ఒక్క హామీ అమలైతలేదు
- కేటీఆర్‌తో గిరిజన రైతుల ఆవేదన
- కాంగ్రెస్‌తో కొట్లాడాలని విజ్ఞప్తి
- మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25: 'ఇదేం పాలన సారూ?



**హైదరాబాద్/శాసనసభ :** రైతుబంధు లేదు, బోనస్ లేదు.. ఒక్క హామీ అమలైతలేదు.. ఆరు గ్యారెంటీలు ఇచ్చేదాకా కాంగ్రెస్‌తో కొట్లాడుండ్రి' అని కేటీఆర్‌తో గిరిజన రైతులు ఆవేదన వెలిబుచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న అనంతరం కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తొర్రూరు రోడ్డులో హైదరాబాద్ బయలుదేరారు. మార్గమధ్యలో మండల పరిధిలోని అమనగల్ శివారు బలరాంతండా వద్ద రోడ్డు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కేటీఆర్ తన కారు ఆపి గిరిజన రైతుల వద్దకు వెళ్లారు. ఆయనకు కొనుగోలు కేంద్రం వద్ద రైతులు సాదరస్వాగతం పలికారు. బలరాంతండాకు చెందిన ఇస్లావత్ బిచ్చా, బీ హేమలతతో కేటీఆర్ ఆప్యాయంగా ముచ్చటించారు. కాంగ్రెస్ పాలన ఎలా ఉన్నది? ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయా?, వడ్ల బోనస్ వచ్చిందా? అని ఆరా తీశారు. దీంతో రైతులు స్పందిస్తూ 'ఇదెక్కడి పాలన సార్.. ఇంత వరకు రైతులకు బోనస్ డబ్బులు రాలే.. సీజన్ ప్రారంభంలోనే కేసీఆర్ రైతుబంధు వేసిండు.. ఇంతవరకు రైతుబంధు రాకపాయె.. మహిళలకు ఉపాధి, భద్రత లేదు.. తులం బంగారం లేదు.. ఒక్క హామీ కూడా అమలు కావట్లే' అని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీలు అమలు చేసే దాకా దళితులు, గిరిజనులు, రైతులు, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ వారికి ధైర్యం చెప్పారు.

**ఇట్లయితదనుకోలే**

కాంగ్రెస్ పార్టీ వస్తే రైతులకు మేలు చేస్తదనుకున్నం. ఇట్లయితదనుకోలే. ఈ ప్రభుత్వం వచ్చినంక రైతులే కాదు, అందరూ నష్టపోయింద్రు. అన్ని సన్న వడ్లే వెయ్యిమని చెప్తే వేసినం. వాటికి కూడా బోనస్ వస్తలేదు. కాంగ్రెస్ వచ్చిన దగ్గర నుంచి గిరిజనులను ఇబ్బంది పెడుతున్నది. లగచర్ల గిరిజన రైతులపై దాడులు చేసి బెదిరించడం మంచి పద్ధతికాదు. అక్కడ నాయకులు గూండాల లెక్క రైతులను కొడుతున్నరు. రైతులపై ఇట్ల దౌర్జన్యం చేయడం దారుణం. ధర్మారపు రాములు, రైతు **రైతులను రేవంత్ మోసం చేసిండు**

ఎక్కడలేని హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయకుండా రైతులను రేవంత్‌రెడ్డి మోసం చేసిండు. ఒక్కసారే రెండు లక్షల రుణ మాఫీ చేస్తనని చెప్పి అనేక కొర్రీలు పెట్టిండు. కుటుంబంలో ముగ్గురం బ్యాంకు రుణాలు తీసుకుంటే ఒక్కరికే మాఫీ అయింది. శాన మంది రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతాంద్రు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత అన్ని సమస్యలే వస్తున్నయి. రైతుల బాధలు పట్టించుకునేటోళ్లే లేరు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింద్రు. వడ్లు మాత్రం ఇంకా కొంటలేరు.




తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

# జిల్లా అనుబంధం

|| మంగళవారం 26 నవంబర్ - 2024 || పేజీలు : 4

## స్ఫూర్తి

### కొండ

ప్రచండ గాలులను ఆస్వాదిస్తూ
నిర్భయముగా నిలుస్తూ
మానవత్వానికీ మౌనసాక్షవుతుంది.

వెలుగు చీకట్లను పట్టించుకోక
తూర్పు పడమర అంచులను కొలుస్తూ
ఎన్నెన్ని క్షణాలైన అచలముగా
నిలిచే పర్వతమంత ఆదర్శముగా
మనిషి పయనం సాగాలి
అద్రి యద అష్టైశ్వర్యాలకు
పొదివైనట్లు ప్రతి నరుడి
యడద పుత్తడి నిలయం కావాలి.

కొండలను చీల్చితే రత్నాలు వెలువడినట్లు
ప్రతి కష్టము సుఖానికి దారి తీయాలి.

అద్రి నీ నామరూపాలు లేకుండా చేస్తున్నా
నిక్కచ్చిగా నిలిచే కంచుకొండ
మానవాళికీ నిబ్బరముగుండాలని సందేశమిస్తుంది
శైలములా ఒంటరైనా శక్తివంత
దీముతో కఠిన సత్తువగా నిలవాలి.

కొండచిలువలా కర్తవ్యాలు చుట్టినప్పుడు
ఏడుకొండలవాడి సాక్షిగా
కాలపు సవాల్ ని స్వీకరించినప్పుడే
కఠినాద్రి మెత్తటి కందుకమవుతుంది.

కొండ అద్దమందు కొంచెమైయుండునట్లు
కొండంత అహంకారం ఇసుమంత వీడితే
అంధకారములో వెన్నెల కురుస్తుంది.

ప్రతి ఒక్కరిలో వుంటుందీ
తమకే తెలియని అనంత విశ్వాససంపద
పర్వతమంత భారముతో
విధి వెక్కిరించినా,కొండచిలువలా
సమస్యలు చుట్టేస్తున్నా
కొండంత సహనాన్నీ ప్రదర్శిస్తే
విజయాలు చిటికెన వేలుపై గొడుగవుతాయి
సమస్యలు ముళ్లపొదల్లా పాదాక్రాంతమవుతాయి

డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

## యాచారం మండల కేంద్రంలో నేత్రపర్వంగా అయ్యప్ప పడి పూజ

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు,అభిషేకం.
- అయ్యప్ప పాటలతో అలరించిన ప్రాంగణం
- బిజెపి నేత ఈటల రాజేందర్ రాకతో ప్రాంగణం అంతా సందడే సందడి
- వేలాది మందికి మహా అన్నదానం.
- మాజీ ఎస్సీ మోర్చ్ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష.



**యాచారం, శాసనసభ న్యూస్ ( నవంబర్ 25) :** స్వగృహం యాచారంలో యాచారం మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య, ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష అయ్యప్ప పగిడి పూజ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం అయ్యప్ప పగిడి పూజకు బిజెపి జాతీయ అధ్యక్షుడు మురళీధర్ రావు, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఆచారి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి బిజెపి నేతలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొప్పు భాష 18 వ మెట్టు ప్రత్యేకంగా పూజా కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది. భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో అయ్యప్పను దర్శించుకున్నారు. పంచమ్మ అమృతాలతో అభిషేకం, గురు స్వామి లతో పూజా కార్యక్రమం చేపట్టారు. స్వామిని స్మరిస్తూ భక్తి కీర్తనలతో పాటలు పాడారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. యాచారంలో



పగిడి పూజకు బిజెపి అగ్రనేత లు రావడంతో యాచారం బస్టాండ్ కొంత ట్రాఫిక్ జామ్ అయ్యింది. ప్రయాణికులు కాస్త ఇబ్బంది పడినట్లు తెలిసింది. డప్పు సప్పులతో పూజకు వచ్చిన అతిథులను స్వాములు అందరూ స్వాగతం పలికారు. గురు స్వామి కొప్పు భాష వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రైతులు, ప్రజలు, సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్పను కోరుకున్నారు. ఈ



కార్యక్రమంలో కొత్త కాపు రవీందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్, ఓ బి సి మోర్చ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగి కార్ రమేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీర బొమ్మల శ్రీనివాస్, నడికుడి కృష్ణ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎమ్మార్వో అయ్యప్ప, దేవరకొండ ఈశ్వర్, అమృత సాగర్, కేసరి తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ..

### సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం:ఎమ్మెల్యే రంగా రెడ్డి.

**తుర్కయంజాల్, నవంబర్ 25 (శాసన సభ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరులోని గుట్టపై పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికిసోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్లోని వేంకటేశ్వర స్వామి ఆలయం, భువనగిరిలోని స్వర్ణగిరి టెంపుల్ మాదిరిగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరానికి తూర్పు భాగాన ఉన్న మునగనూరులోని కొండపై వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నందున... దీనికి ప్రాచీగిరి నామకరణం చేసినట్లు తెలిపారు.



గత పదేళ్లుగా ఇక్కడ ఆలయ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నా... ఇప్పుడు ఆ సమయం రావడం ఆనందంగా ఉందని తెలిపారు. సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క భీంరెడ్డి, మల్రెడ్డి యాదిరెడ్డి, అభిషేక్రెడ్డి, టి. పి.సి.సి సభ్యులు,కౌన్సిలర్ కాకుమాన్ సునీల్,స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్రెడ్డి,



కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, నాయకులు కుంట గోపాల్రెడ్డి, వంగేటి గోపాల్రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధన్రాజ్, గుత్తా వెంకట్రెడ్డి, నక్కా శ్రీనివాస్గౌడ్, రమేష్గౌడ్, వాసు, డా.రాగ్యానాయక్ , కమిషనర్ అమరేందర్రెడ్డి, డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నేరళ్ళ లింగయన్





**చండూర్ నవంబర్ 25 (శాసనసభ న్యూస్) :** చండూరు మండలంలోని తిమ్మారెడ్డి గూడెం నుండి నర్సింహుల గూడెం డాంబర్ రోడ్డు వరకు ప్రయాణికులకు ఇబ్బంది కలిపిస్తూ మరీ వర్షాకాలంలో ఆ రోడ్డు నుండి ప్రయాణం చేయాలంటే అంత బురదతో నిండిపోయిన పరిస్థితి ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాలి. బండి ఎక్కడ స్కిడ్ అయి పడిపోతుందో తెలియదు ముఖ్యంగా నెర్మట, ధోనిపాముల, జోగిగూడెం, కొడాపురం, ప్రజలు నాంపల్లి మల్లేపల్లి పోవాలి అంటే చుట్టూ 10 కిలోమీటర్లు తిరిగి ప్రయాణించాలి ఎక్కువగా వ్యవసాయ కూలీలు ఉద్యోగులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి కావున ప్రయానికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా సేవా గుణం కలిగి ఉండాలి : కాసాల



**చండూర్ నవంబర్ 25 (శాసనసభ న్యూస్) :** సమాజ సేవకై ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సేవాగుణం కలిగి ఉండాలని సామాజిక ఉద్యమ నాయకుడు, ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. ఇటీవల మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన దామెర రాజు ప్రమాద బారిన పడగా, వైద్య ఖర్చులకు డబ్బులు లేక రాజు కుటుంబం ఇబ్బందుల పడుతున్న విషయాన్ని తెలుసుకొని సోమవారం ఆయన రాజు ఇంటికి వెళ్లి వారి కుటుంబంతో మాట్లాడారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులకు కాసాల పదివేల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట పలువురు యువకులు పాల్గొన్నారు.

## మనుషుల్లో దేవుళ్ళు గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి

### - మేమున్నాం అంటూ సహాయం అందించే ప్రజా నాయకులు



జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకుడు డాక్టర్ సిద్ధం.ఉజ్వల్ రెడ్డి.



రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి.

**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 :** జహీరాబాద్ ప్రాంత ప్రజలను ఆదుకునే నిజమైన దేవుళ్ళుగా రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి లు. కాంగ్రెస్ నాయకులుగా జహీరాబాద్ ప్రాంత ప్రజలకు అందుబాటులో మేము ఉన్నాము అంటూ పేద ప్రజలకు ఎలాంటి ఆపద లేకుండా చూస్తున్న ఘనత వారిద్దరికీ దక్కుతుందని జహీరాబాద్ ప్రాంత ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ , ఎల్ ఓ సి అందజేసి, ప్రతి గ్రామములో పెళ్లిళ్లు, శుభ కార్యాలకు ప్రతి గ్రామము లో ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ తమదైన శైలిలో ముద్ర వేసుకుంటు న్నారు. ఇద్దరూ కూడా రాజకీయపరంగా కుటుంబ సభ్యులుగా పేరుగాంచిన వారని వారిద్దరి సేవలను జహీరాబాద్ ప్రాంత ప్రజలు కొనియాడుతు న్నారు. అటు రాజకీయపరంగా రాష్ట్ర ప్రభుత్వంతో బాగా సంబంధం ఉన్నట్టు జహీరాబాద్ ప్రాంత ప్రజలకు భారీ నమ్మకం. మరోవైపు ఎంపీ ఢిల్లీలో మకాం వేసి జహీరాబాద్ ప్రాంత వాస్తవ్యులై తమదైన శైలితో కృషి చేస్తున్నారని జహీరాబాద్ ప్రాంత వాస్తవ్యులకు పూర్తి నమ్మకమని ప్రజలు కోరుతున్నారు.

## కొమురం భీమ్ అవార్డు అందుకున్న చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ - ఐదారి కలం నాగిళ్ళ శంకర్




**చండూర్ నవంబర్ 24 (శాసనసభ న్యూస్) :** డా || ఎ.పి.జె. అబ్దుల్ కలాం 93.వ జయంతి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 149.వ జయంతి పురస్కారాలు-2024 ఆదివారం రోజు హైదరాబాద్ రవింద్రభారతి లో అవార్డును డా ఎస్.సరోజనమ్మ అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు ఆధ్వర్యంలో కొమురం భీమ్ అవార్డు తో ఘనంగా సన్మానం చేసారు. నాగిళ్ళ శంకర్ (కలం: ఐదారి)ఫౌండర్ చైర్మన్ చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ ని ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక వేత్త దైవాజ్ఞశర్మ సినీ హీరో నరేన్ తేజ్ సినీ ఆర్టిస్ట్ లక్ష్మీ,రజినీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐదారి శంకర్ మాట్లాడుతూ గుర్తింపు ఇచ్చి నాకు అవార్డును అందచేయడం జరిగింది. ఇంత గొప్ప అవార్డుకి నన్ను ఎన్నుకున్న అభిలాష సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ సరోజనమ్మ హృదయ పూర్వక నమస్కారాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఖాదర్ పాషా,సతీష్,శివ లీల,లక్ష్మి బాయ్ క్రీడాకారిణి ఉపతల్ల సునీత,సింగర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక రైతు సమస్యల పైన మంచాల తహసిల్దారుకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మెమోరడం




**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 :** కార్మిక కర్షక రైతు సమస్యల పైన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను సోమవారం నాడు మంచాల మండల తహసిల్దార్ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వె-ంమోరా అన్నం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల జంగయ్య, సీఐటీయూ మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కాళ్ల జంగయ్య, మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్తన ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కార్పొరేటర్ల ప్రయోజన ం కోసం దేశ స్వాతంత్రాన్ని సవలంబలను తాకట్టు పెడుతున్నదనీ అన్నారు. ఈ నేపథ్యంలో 10 జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయనీ తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2024 నవంబర్ 15 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాలు పంపిణీ సభలు సమావేశాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విస్తృత ప్రచారం చేసి ప్రభుత్వ అధికారుల కు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. నవంబర్ 26న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేయాలని కోరారు .రాష్ట్రంలో కార్మికులు యావత్ శ్రమజీవులు వేలాదిగా పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా నాయకులు గ్యార పాండు, రైతు సంఘం మండల నాయకులు బక్కతట్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 27న నాగోల్ దేవకి ఫంక్షన్ హాల్లో షిరిడి సాయి భక్త ఐక్యవేదిక సమావేశం

**- అన్ని షిరిడి సాయి మందిరాల నిర్వాహకులు సమావేశాన్ని జయప్రదం చేయాలి.**
**- చింతపల్లి షిరిడి సాయి సన్నిధి ఆలయ చైర్మన్ మంచి కంటి ధనుంజయ పిలుపు**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 :** షిరిడీ సాయిబాబాపై గత కొద్దికాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టే ందులకు "షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక"ఆధ్వర్యంలో తెలంగాణా లోని అన్ని షిరిడీ సాయి మందిరాల నిర్వాహకుల సమావేశాన్ని హైదరాబాద్ వేదికగా ఈనెల 27 బుధవారం రోజున ఉదయం 9 గంటలకు నాగోల్ లోని "దేవకి కన్వెన్షన్" హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని చింతపల్లి శిరిడి సాయి సన్నిధి ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు. సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, షిరిడీ, సీఈఓ – శ్రీ గోరక్ష గాడిల్కర్ ముఖ్య అతిధిగా హాజరవుతయారని.కావున తెలంగాణా లోని అన్ని షిరిడీ సాయిమందిర నిర్వాహకులను (చైర్మన్/ప్రెసిడెంట్, సెక్రెటరీ, ట్రెజరర్లు) ఈ మహా కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని తెలియజేశారు. వివరాలకు చరవాణి నెంబర్ 8885003535 కు సంప్రదించాలని,మంచికంటి ధనుంజయ, (చైర్మన్, చింతపల్లి సాయి సన్నిధి), గుండా మల్లయ్య, (మాజీ చైర్మన్, దిల్సుఖ్ నగర్ సాయిబాబా ఆలయం), పి.వి.సాయి, (సెక్రటరీ, డిడి కాలనీ, బాగ్ అంబరపేట్ సాయిబాబా ఆలయం),షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక, హైదరాబాద్, తెలంగాణ. తరపున తెలియజేశారు.



చింతపల్లి సాయి సన్నిధి చైర్మన్ మంచి కంటి ధనుంజయ

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి : కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి.



**తుర్కయంజాల్,నవంబర్ 25(శాసన సభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ 14వ వార్డులో నివాస గృహాలపై నుంచి వెళ్తున్న కరెంట్ తీగలను తొలగిస్తామని స్థానిక కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని నీలాద్రినగర్ కాలనీలో విద్యుత్ అధికారులతో కలిసి కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి పర్యటించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, స్థానిక ప్రజలతో కలిసి సమావేశమయ్యారు. విద్యుత్ సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామనితెలిపారు.మున్సిపల్ నిధులతో కాలనీలో ఇళ్లపై నుంచి వెళ్తున్న తీగలను తొలగించి, నాలుగు నూతన స్థంబాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ సురేష్, ఏడీఈ శ్రీనివాస్, ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేకల ప్రమోద్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**చండూర్ నవంబర్ 25 (శాసనసభ న్యూస్) :** యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు సోమవారంకేక్ కట్ కట్ చేసి శాలువాల తో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అబ్బన బోయిన రామకృష్ణ యాదవ్, జలా మణికంఠ, సోము లింగస్వామి,ఖలీల్,పొట్టిపాక శ్రీనివాస్,ఎమ్.డి.సమీర్,బుర్ర మధు,నాగరాజు, వర్కలా మధు,కె.శివ,నాగరాజు,సైదులు, మహేందర్, జె. శివ, తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ మోసాల పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో తమ క్రెడిట్ కార్డ్స్ నుండి 96,000/- నుండి ఓటీపీ లు వచ్చి కట్ అయినవి అని బాధితుడు బుగ్గ వరపు రమేష్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తి కాల్స్ చేసి తమ కూతురు పై కేసు అయింది అని చెప్పి 30,000/- డిమాండ్ సిబిఐ పేరుతో బెదిరించారని బాధితుడు తాళ్ల వెంకటేష్ గౌడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఇలాంటి కాల్స్, సైబర్ నేరల పై నేరుగా 1930 కాల్ చేయాలనీ పోలీసుల సూచనలు చేశారు.



# కూనారంలో కోడూరి రత్నమ్మ దశదిన కర్మ కార్యక్రమం

**- కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**




**నర్సంపేట, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 :** పెద్దపెల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన కోడూరి రాజీరు గౌడ్, ఆంజనేయులు గౌడ్ మాతృమూర్తి కోడూరి రత్నమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు బొమ్మ శంకర్ గౌడ్, జమ్మికుంట మండల నాయకులు వేముల రాజశేఖర్, కాల్వశ్రీరాంపూర్ మండల నాయకులు కోడూరి శ్రీకాంత్ గౌడ్, వడ్లకొండ నితిన్ గౌడ్, శ్రీనివాస్ తదితర బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని కోడూరి రత్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## శ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామీ సేవలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులు





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 25 :** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని శ్రీ బుగ్గా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని కుంటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రాథాలయ శాఖ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, నియోజకవర్గ యువజన యువ నాయకులు జెర్కొని రాజు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోగిగూడెంలో సగర ఉప్పర సంఘం నూతన ఎన్నికల సమావేశం



**చండూర్ నవంబర్ 25 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండల పరిధిలోని జోగిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సగర సంఘం నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బల్గురి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగురి ప్రవీణ్ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్లెట్ల మారయ్య సాగర్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నేర్లకంటి సుధాకర్ సాగర కొలుగూరి రామకృష్ణ సగర, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండెం ఆనంద్ సాగర్ ఆధ్వర్యంలో నూతన సగర సంఘం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది జోగిగూడెం సగర సంఘం అధ్యక్షులుగా ఉంగరాల వేమయ్య సగర, ప్రధాన కార్యదర్శిగా కొల్గూరి వెంకటయ్య సగర, కోశాధికారిగా ఆలేటి నగేష్ సగర, యువజన సంఘం అధ్యక్షులుగా ఆస్కాని గణేష్ సగర, ప్రధాన కార్యదర్శిగా రాపర్తి కేశవులు సగర, కోశాధికారిగా ఉంగరాల వాసుదేవ్ సగర, మహిళా అధ్యక్షులుగా ఆస్కాని కల్పన సగర, ప్రధాన కార్యదర్శిగా ఆలేటి జ్యోతి సగర, కోశాధికారిగా ఉంగరాల అమృతమ్మ సగరలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగిగూడెం గ్రామ కుల పెద్దలు, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట్టాలలో సగర ఉప్పర సంఘం నూతన కమిటీ ఎన్నికల సమావేశం.



**చండూర్ (మర్రిగూడెం) నవంబర్ 25 (శాసనసభ న్యూస్) :** మర్రిగూడెం మండల పరిధిలోని కోట్టాల గ్రామంలో సోమవారం రోజు సగర ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రదాన కార్యదర్శి బలుగురి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ సాగర్, రాష్ట్ర సగర ఉప్పర సంఘం ఉపాధ్యక్షుడు కలెట్ల మారయ్య ఆద్వర్యంలో సగర ఉప్పర సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. సగర ఉప్పర సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు గంట యాదయ్య, ప్రధాన కార్యదర్శి కక్కునూరి వెంకటేష్ , కోశాధికారి గంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొలుగూరి విష్ణు ఎన్నుకున్నారు. సగర ఉప్పర సంఘం గ్రామ యువజన అధ్యక్షుడు గంట రాజు, ప్రధాన కార్యదర్శి ఉంగరాల ఆంజనేయులు, కోశాధికారి కలెట్ల వంశీ, ఉపాధ్యక్షుడు నేర్లకంటి శ్రీకాంత్ ఎన్నుకున్నారు. అదే విధంగా సగర ఉప్పర సంఘం మహిళా అధ్యక్షురాలు కొలుగూరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శి కక్కునూరి శ్రావణి, కోశాధికారి నేర్లకంటి శోభారాణి, కక్కునూరి జానకమ్మ ఎన్నుకోవడం జరిగింది.

## నీలోఫర్ కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు..



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** హైదరాబాద్‌లోని నీలోఫర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ నుంచి శిశువును కిడ్నాప్ చేసిన ముగ్గురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. బేబీ సౌక్షెన్ సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.నిందితులను షాహీన్ బేగం (28), రేష్మా (30), అబ్దుల్లా (35)గా గుర్తించారు. జహీరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల గృహిణి హసీనాబేగం అక్టోబర్ 25న మగబిడ్డకు జన్మనిచ్చింది. శనివారం రోజు కామెర్లు ఉన్నట్లు(జాంటిస్) నిర్ధారణ కావడంతో చికిత్స కోసం శిశువును నీలోఫర్ చిల్డ్రన్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు.నవంబర్ 23న, హసీనా, ఆమె తల్లి డిశ్చార్జ్ కాగితాలపై సంతకం చేసే పనిలో ఉండగా బురా ధరించిన ఒక మహిళ ఆసుపత్రి గురించి అంతా తెలుసని వారి వద్దకు వచ్చింది. మహిళ హసీనా తల్లి దృష్టి మరల్చడంతో, ఇతర నిందితులు శిశువును అపహరించి పారిపోయారు. దీంతో బాధితులు వెంటనే పోలీసులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం నాంపల్లి పోలీసులు ఐదు బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి, 44వ జాతీయ రహదారిపై కర్నూలు వైపు వెళ్తున్న అనుమానితుడి వాహనాన్ని గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా, పోలీసులు స్థానిక అధికారులతో సమన్వయం చేసి కర్నూలు హైవేపై బృందాన్ని పంపించారు. నవంబర్ 24న జోగులాంబ గద్వాల్ జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద నిందితుడి వాహనాన్ని గద్వాల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బృందం అడ్డుకుంది. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తరలించారు. ముగ్గురు కుమార్తెలకు తల్లిదండ్రులైన అబ్దుల్లా, అతని భార్య రేష్మ మగబిడ్డ కోసం చూస్తున్నారు. ఈ క్రమంలోనే మరో కాన్పులో అమ్మాయి పుడితే ఎలా ఆలోచించి.. మగ శిశువును పెంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం మగ శిశువును కిడ్నాప్ చేయాలని పథకం వేశారు. రేష్మా చెల్లెలు షాహీన్ బేగం, అబ్దుల్లా నవంబర్ 23 న, అబ్దుల్లా, షాహీన్ బేగం నీలోఫర్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ షహీన్ కొడుకు కనిపించాడు. తల్లి దృష్టి మరల్చి శిశువును కిడ్నాప్ చేశారు. అనంతరం కర్నూల్ పారిపోయే ప్రయత్నం చేశారు.